# అంతర్జాతీయ ప్రార్థనోత్సవాలు 2025

**స్తుతి**—దేవుడు విజయశీలుడు: రక్షించుటకు, విమోచించుటకు, జయమును పొందుటకు, ఓడించుటకు, విరోధిని అధిగమించిన లేదా ఓడించినవాడు; విజయవంతుడు.

1 దినవృత్తాంతములు 29:11 యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము, మహాత్మ్యమును, పరాక్రమమును, ప్రభావమును, తేజస్సును, ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొనియున్నావు

కీర్తనలు 98:1 యెహోవా ఆశ్చర్యకార్యములు చేసియున్నాడు, ఆయననుగూర్చి క్రొత్త కీర్తన పాడుడి. ఆయన దక్షిణ హస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజేసియున్నది

సామెతలు 21:31 యుద్ధ దినముమునకు గుఱ్ఱములను ఆయత్తపరచుటకద్దు గాని రక్షణ యెహోవా ఆధీనము

1 కొరింథీ 15:57-58 అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక. కాగా నా ప్రియ సహోదర సహోదరీలారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి.

**పాపములు ఒప్పుకొనుట**—1 యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును

**కృతజ్ఞతలు చెల్లించుట**—కీర్తనలు 20:5 యెహోవా, నీ రక్షణనుబట్టి మేము జయోత్సాహము చేయుచున్నాము. మా దేవుని నామమును బట్టి మా ధ్వజమునెత్తుచున్నాము. నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరచును గాక.

## మధ్యవర్తిత్వ ప్రార్థన—

**పిల్లలకొరకు:** ప్రభువా, ________యొక్క విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొనియుండును గాక. 1 కొరింథీ 2:5

**క్రైస్తవేతరుల కొరకు:** ప్రభువా, నీ నామముననే మేము రక్షణపొందవలెను గాని మరి యెవరివలనను రక్షణ కలుగదు; ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అని ____ తెలుసుకొనును గాక. అపో 4:12

**ఉపాధ్యాయులకొరకు:** వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే ________ పలుకును గాక. దుర్భాష యేదైనను వారి నోట రానీయకుండును గాక ఎఫెసీ 4:29

**పాఠశాలలకొరకు:** దేవా, నీవు ఆకాశమందు విని, నీ దాసులను మరియు ________ స్కూల్ చేసిన పాపమును క్షమించి, _______ స్కూల్ నడువవలిసిన సన్మార్గమును వారికి చూపించుము. 1 రాజులు 8:36

దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో MIP యొక్క ప్రతి అవసరతను తీర్చును గాక. ఫిలిప్పీ 4:19

**ఆశీర్వాదప్రార్థన:** ప్రభువైన యేసుక్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక. 2 కొరింథీ 13:14

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్